క్లుప్తంగా

సభను విజయవంతం చేయండి



సిరిసిల్ల అర్బన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు ఈనెల 19న ఎమ్మార్పీస్, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత కోరారు. గురువారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దివ్యాంగుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలన్నారు. సమావేశంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు జోగిని తిరుపతి, రాములు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల విదేశీ విద్యకు ఉపకార వేతనాలు

సిరిసిల్లకల్చరల్: విదేశాల్లో విద్యాభ్యాసం చేసే మైనారిటీ విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి భారతి ప్రకటనలో కోరారు. వెబ్‌సైట్‌లో విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సులు చేస్తున్న అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈనెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 99499 10828లో సంప్రదించాలని సూచించారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ పి.మాధవి, డాక్టర్ ఏ. వెంకట్రాం, మండల వ్యవసాయాధికారి సందీప్, తదితరులు రైతులకు అధిక దిగుబడులు, ఆధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తాడూరులో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. రైతులు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను ఉపయోగించాలని సూచించారు. పచ్చిరొట్ట, వర్మీ కంపోస్ట్, పేడ ఎరువులను ఉపయోగించాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రజియా, సుల్తానా, శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పుచ్చకాయపై మంత్రి వివేక్ ముఖచిత్రం



ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన కార్వింగ్ కళాకారుడు శ్యామంతుల అనిల్‌కుమార్ గురువారం రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి వివేక్ ముఖచిత్రాన్ని పుచ్చకాయపై చెక్కి అభిమానం చాటుకున్నాడు. మంత్రిగా వివేక్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా 20 నిమిషాల వ్యవధిలో ఆయన ముఖచిత్రాన్ని పుచ్చకాయపై వేసి కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. అనిల్‌కుమార్‌ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్‌లు అభినందించారు.

సినారెకు నివాళి



నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

వేములవాడరూరల్ : వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో సినారె వర్ధంతిని కవులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కవితా కర్పూర క్షేత్రం వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

మిలటరీ దుస్తుల్లో ఎస్పీఎఫ్ సిబ్బంది



మిలటరీ దుస్తుల్లో ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయ భద్రతా వ్యవహారాలు చూసే ఎస్పీఎఫ్ సిబ్బంది గురువారం మిలటరీ దుస్తుల్లో కనిపించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారంలో రెండ్రోజులపాటు ఎస్పీఎఫ్ సిబ్బంది మిలటరీ దుస్తులు ధరించాలన్న నిబంధన మేరకు గురువారం ఈ దుస్తులు ధరించినట్లు ఎస్పీఎఫ్ ఏఎస్సై మహేందర్‌రెడ్డి తెలిపారు.



బోయినపల్లి: గుండన్నపల్లిలో గులాబీ పూలతో విద్యార్థులకు స్వాగతం..



రుద్రంగి: పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

మోగిన బడిగంట

వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు గురువారం తెరుచుకున్నాయి. తొలిరోజు విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు చేరుకున్నారు. ప్రభుత్వం అందించిన పుస్తకాలు, యూనిఫామ్స్‌ను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. బోయినపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలకు హాజరైన విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలతో స్వాగతం పలికారు. మొదటిరోజు గుండన్నపల్లి, కోరెం పాఠశాల ఉపాధ్యాయులు గులాబీ పూలతో ఆహ్వానించారు. బోయినపల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ఎస్‌వో లింగవ్వ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పూలతో స్వాగతం పలికారు.

– సాక్షి నెట్‌వర్క్



వేములవాడఅర్బన్: విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు



ఇల్లంతకుంట హైస్కూల్‌లో..



తంగళ్లపల్లి: తాడూర్‌లో యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు



ఎల్లారెడ్డిపేట: కిషన్‌దాస్‌పేట ప్రైమరీ స్కూల్‌కు ఉత్సాహంగా వస్తున్న విద్యార్థులు



వేములవాడ : ఉర్దూ మీడియం స్కూల్‌లో..



కోనరావుపేటలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రీ ప్రైమరీకి అనుమతించండి

సిరిసిల్ల ఎడ్యుకేషన్: జిల్లాలో ప్రీ ప్రైమరీ విద్యా విధానానికి అధికారిక ఉత్తర్వులు ఇవ్వాలని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు జిల్లా విద్యాధికారికి గురువారం వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాలకు ప్రీప్రైమరీ స్కూల్స్‌కు అనుమతించిన విషయాన్ని గుర్తుచేశారు. అందులో రాజన్నసిరిసిల్ల జిల్లా పేరు లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యనందించడం లేదన్నారు. అయితే అనేక ఏళ్లుగా జిల్లాలోని స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నా గుర్తింపు లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ఈమేరకు అనుమతించాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, జిల్లా కోశాధికారి అంబటి రమేశ్, జిల్లా కార్యదర్శి స్వామి పాల్గొన్నారు.



డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

'ప్రైవేటు'లో ఫీజులను నియంత్రించాలి



మాట్లాడుతున్న మల్లారపు ప్రశాంత్

ముస్తాబాద్: ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ లేకుండా పోయిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. ముస్తాబాద్‌లో విలేకరులతో గురువారం మాట్లాడారు. మండలకేంద్రంలో కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, విద్యార్థులకు యూనిఫామ్స్ విక్రయిస్తున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తూ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు కల్యాణ్‌కుమార్, మనోజ్ కుమార్, త్రినేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



రుద్రంగి: బోనాలతో వెళ్తున్న శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం సభ్యులు



తంగళ్లపల్లి : యాదవ సంఘం ఆధ్వర్యంలో..

సిరిసిల్ల అర్బన్/తంగళ్లపల్లి/రుద్రంగి: సిరిసిల్ల పట్టణ పరిధిలోని చిన్నబోనాలలో పోచమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లి నైవేద్య సమర్పించారు. తంగళ్లపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు బోనాలతో పోచమ్మ ఆలయానికి తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కిషన్, రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

'ఆదికి మంత్రి పదవి ఇవ్వాలి'



వేములవాడ: రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు కులస్తుల్లో ఒకే ఒక్కరు ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలిచారని, మంత్రిగా అవకాశం ఇవ్వాలని ఆయన అభిమానులు, అనుయాయులు కోరారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి విన్నవించారు.

మంత్రి వివేక్‌ను కలిసిన చక్రధర్‌రెడ్డి

ముస్తాబాద్: మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన గడ్డం వివేక్‌ను కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కనమేని చక్రధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా గురువారం హైదరాబాద్‌లో కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపినట్లు చక్రధర్‌రెడ్డి తెలిపారు. కార్మిక శాఖ మంత్రిగా మరిన్ని ఉన్నత సేవలు అందించాలని ఆకాంక్షించామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముస్తాబాద్: ముస్తాబాద్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈ విష్ణుతేజ ఒక ప్రకటనలో తెలిపారు. ముస్తాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ నిలిపివేస్తున్నామన్నారు.

సంక్షిప్త వార్తలు

● మరమ్మతులు చేపడుతాం

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్ది ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం మరమ్మతు పనులు చేపడుతామని జిల్లా వైద్యాధికారి రజిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెర్లుమద్ది ఉపకేంద్రంలో వృథాగా పడి ఉన్న వాటర్ ట్యాంక్‌పై గురువారం ×సాక్షి×లో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్యాధికారి స్పందించారు. త్వరలోనే మరమ్మతు పనులు చేపడుతామని స్పష్టం చేశారు. పగిలిపోయిన వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్తది బిగిస్తామని తెలిపారు.

● గుంతలు పూడ్చుతాం

ఎల్లారెడ్డిపేట: పదిర వంతెనపై సిరిసిల్ల– కామారెడ్డి ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చివేస్తామని ఆర్‌అండ్‌బీ ఈఈ పీఏ సర్దార్ జవహర్ సింగ్ తెలిపారు. ×గుంతల రోడ్డుతో తిప్పలు× అనే శీర్షికన గురువారం ×సాక్షి×లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

● ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

వీర్నపల్లి: ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తిచేయాలని ఏఎంసీ చైర్మన్ రాములు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు గురువారం భూమిపూజ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు చంద్రమౌళి, జోగుల మంజుల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంతయ్య, కుమార్, ఏఈ చైతన్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● సింగిల్‌విండోపై ఫిర్యాదు

బోయినపల్లి: మండలంలోని మాన్వాడ సింగిల్‌విండో చైర్మన్ సంఘం సర్వసభ్య సమావేశాలు (ఎంసీ) నిర్వహించడం లేదని వైస్ చైర్మన్‌బొల్లం జీవన్‌కుమార్ గురువారం డీసీవోకు ఫిర్యాదు చేశారు. సీఈవోను అడిగితే అధ్యక్షులు చెప్పాలని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. సింగిల్‌విండోలో జరిగిన ఆర్థిక అవకతవకలపై విచారణ జరపాలని జీవన్ డీసీవోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

● పాఠశాల స్థలాన్ని కాపాడాలని వినతి

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన క్రీడాస్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారని, స్థలాన్ని కాపాడాలని కోరుతూ డెప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన స్థలాన్ని కొందరు వ్యక్తులు చదును చేస్తున్నారని, దీంతో విద్యార్థులకు క్రీడలకు స్థలానికి ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు.

● ఎల్వోసీ మంజూరు

వేములవాడ: అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర చికిత్స అవసరమున్న పలువురికి రూ.7.50 లక్షల విలువైన ఎల్‌వోసీలను బాధిత కుటుంబాలకు గురువారం అందజేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. కోనరావుపేట మండలం నిమ్మపల్లికి చెందిన రేపాక చిన్న మల్లయ్యకు రూ. 2.50 లక్షలు, వీర్నపల్లి మండలం మద్దిమల్లకు చెందిన జ్యోతికి రూ. 2.50లక్షలు, జగిత్యాల జిల్లా కథ లాపూర్ మండలం అంబారిపేటకు చెందిన దూడవెల్లి మధుమితకు రూ.2.50 లక్షలు ఎల్‌వోసీ మంజూరైనట్లు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

● వ్యక్తి ఆత్మహత్యా యత్నం

ఇల్లంతకుంట: పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి యత్నించాడు. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిపల్లికి చెందిన పండుగ భూదవ్వ తన కొడుకు కోడలు తనను పట్టించుకోవడంలేదని ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. గురువారం భూదవ్వ ఇంటికి రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది వెళ్లారు. కొడుకు చక్రపాణి వేరే ఇల్లు కిరాయి తీసుకుందామని భార్యకు తెలిపాడు. దీంతో దానికి ససేమిరా అంటూ గ్రామంలోని మహిళా సంఘాలను ఇంటికి తీసుకురాగా చక్రపాణి బయటకు వెళ్లి గడ్డి మందు తాగాడు. చికిత్స నిమిత్తం స్థానికులు ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, వెనుదిరిగారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కోనరావుపేట: కొలనూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నేరెళ్ల సాయబ్‌గౌడ్‌కు రూ. 60 వేలు, చెందిన సాయబ్‌కు రూ. 60 వేల విలువైన చెక్కులను అందించారు. వీరవేణి తిరుపతియాదవ్, కమలాకర్, తాళ్లపెల్లి విజయ్, దేవేందర్, తదితరులున్నారు.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్ శివారు సింగసముద్రం పరిధిలోని సాగునీటి కాలువలు పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో నిండిపోయాయి. అధికారులు కాలువల్లోని గడ్డి, పిచ్చిమొక్కలు తొలగించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. దీంతో చివరి ఆయకట్టు వరకు సాగునీరు ముందుకు పారకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
భాస్కర్‌రెడ్డి, నీటిపారుదల శాఖ ఏఈఈ, సెల్ : 9133 234930

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



వెంకంపేట ప్రాథమిక పాఠశాలలో చేరిన పిల్లలతో ఉపాధ్యాయులు

సుందరంగా సర్కారు బడి

● వెంకపేట ప్రభుత్వ పాఠశాలలో తొలిరోజే 17 మంది విద్యార్థులు అడ్మిషన్లు

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని సర్కారు బడిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. బడి బాటలో ఇంటింటా తిరుగుతూ పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఉపాధ్యాయుల ప్రయత్నం ఫలించడంతో కొత్తగా 17 మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పొందారు. గురువారం పాఠశాలలు ప్రారంభం కావడంతో జిల్లా కేంద్రంలోని వెంకంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అందంగా ముస్తాబు చేశారు. పాఠశాలల వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోర దామోదర్, ఉపాధ్యాయురాళ్లు సీహెచ్ రాణి, పద్మ, వెల్పుల సౌభాగ్య స్వాగతం పలికారు. పాఠశాలలోని సదుపాయాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయిలో రాణిస్తున్న వారి గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. బడి బాటతో వచ్చిన స్పందన బాగుందని ప్రధానోపాధ్యాయుడు దామోదర్ తెలిపారు. తమకు ఎంఈవో దూస రఘుపతి, కాంప్లెక్స్ హెచ్‌ఎం డాక్టర్ సకినాల శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలరని ఆయన వివరించారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



కోనరావుపేట: సుద్దాలలో దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు



గంభీరావుపేట: దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు

గంభీరావుపేట: మండలకేంద్రంలోని రైతువేదికలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ మారుతిరెడ్డి రైతులకు చట్టంపై అవగాహన కల్పించారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసమస్యలకు సంబంధించిన అర్జీలు స్వీకరించారు.

ముస్తాబాద్: భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సురేశ్ అన్నారు. ముస్తాబాద్‌లో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మ్యుటేషన్, సాదాబైనామా, సవరణలు వంటి విషయాల్లో దరఖాస్తులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఆర్‌ఐ రఘు, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని సుద్దాల, నాగారంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, డెప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ దరఖాస్తులు స్వీకరించారు.

ఎల్లారెడ్డిపేట: భూ భారతితో భూ సమస్యలు పరిష్కారమవుతాయని సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. సంఘం డైరెక్టర్లు వెంకట నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రావు, రామచంద్రారెడ్డి, సతీష్, ఎల్లయ్య, సుధాకర్, కార్యదర్శి కిశోర్, సిబ్బంది పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలో తాడూర్, జిల్లెల్ల గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రెండు గ్రామాలకు కలిసి 97 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ జయంత్‌కుమార్ తెలిపారు. కాగా నేటితో రెవెన్యూ సదస్సులు ముగియనున్నాయి.

ఇల్లంతకుంట: కందికట్కూర్, అనంతగిరి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కందికట్కూర్‌లో 36, అనంతగిరి రెవెన్యూ సదస్సులో 46 ఫిర్యాదులు స్వీకరించినట్లు తహసీల్దార్ ఎంఏ ఫారూఖ్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, శశి, సంతోష్, వీఆర్వో సింగారెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న కొక్కు దేవేందర్‌యాదవ్

సిరిసిల్ల అర్బన్: ప్రభుత్వం యాదవుల పట్ల అణిచివేత ధోరణి అవలంబిస్తుందని, ప్రాధాన్యం ఉన్న పదవులు ఇవ్వకపోతే రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గాంధీ భవన్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపడుతామని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, రూ.5వేల కోట్లు కేటాయించాలన్నారు. రానున్న కొత్త మంత్రి వర్గంలో యాదవులకు ఎమ్మెల్సీ ఇచ్చి, మంత్రి వర్గంలో చోటు కల్పించకపోతే దీక్ష చేపడుతామన్నారు. రాష్ట్ర నాయకులు వీరబోయిన మల్లేశం యాదవ్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ప్రశాంత్, స్వామి, కృష్ణకాంత్, చంద్రశేఖర్, రాజు, వెంకటేశ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.